# పాపమరణముల నియమములు

**పాఠ్యోద్దేశం :** జీవనియమమునకు అవిధేయత చూపుటే పాపమనియు, దేవుని నుండి వేరైన పాపభరితమైన జీవితమే మరణమనియు చూపుట.

## ఉపోద్ఘాతము

*పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము. 1 యోహాను 3:4*

అని అపొస్తలుడైన యెహాను చెప్పుటను బట్టి , తానెవరికి పత్రికవ్రాసెనో వారు **జీవనియమ ము**ను ఎరిగినవారని తాను భావించియుండెనని తలంచవచ్చును. పాపమును గుర్తించుటకు మనము నూతన నిబంధన యొక్క జీవ నియమమును అర్థం చేసుకొనవలెను (హెబ్రీ. 8:10-12).

“హమర్తియా (HAMARTIA) అను గ్రీకు పదము నుండి పాపము అను తెలుగు మాట వచ్చినది. దీని అర్థమేమనగా తప్పిదము. తప్పిదమనగా హద్దును మీరుటని భావము. పాపమనగా ఆజ్ఞాతిక్రమము. కాబట్టి పాపమును చర్చించుటకు ముందే, శీఘ్రగతిని మనము ఆజ్ఞ లేక నియమమును గుర్తించవలసియున్నది. మొదటి భాగములో, చివరి పాఠమిపుడు పునఃశ్చరణ చేసికొనుట ఎంతో సహాయకరము. మనము గుర్తించవలసిన నియమము, జీవనియమమై యున్నది. దీనినే, “దేవుని విషయమైన ధర్మశాస్త్రమ” నియు “క్రీస్తు విషయమైన ధర్మశాస్త్రమ”నియు అపొస్తలు డైన పౌలు కొరింథీయులకు వ్రాసిన తన మొదటి పత్రికలో తెలియపరచెను (1 కొరింథీ. 9:21). రోమా పత్రికలో, “జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము”, “దేవుని ధర్మశాస్త్రము” అను పద జాలములను ప్రయోగించెను (రోమా 8:2,7). ఈ నియమము, పాపమరణ నియమముల నుండి విశ్వాసులైన క్రైస్తవులను విడిపించెనని పౌలు ప్రకటించెను.

## పాఠము

పాపనియమమనగానేమి? తేలికపాటి జవాబుతో మనము ప్రారంభించుదము. జీవ నియమము కాని ప్రతీది పాపనియమమే. “పాపము చేయు ప్రతీవాడును పాపమునకు దాసుడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాన”ని యేసు పలికిన దానిని బట్టి పాపము యొక్క నిర్వచన మీ సందర్భములో చక్కగానున్నది (యోహాను 8:34). ఆజ్ఞాతిక్రమము కంటే పాపము మించినదగు చున్నది. అది ఆజ్ఞను అతిక్రమించు మానవుని ఏలుచున్న, ఒక నియంత. “ఒకడు దేనివలన జయింపబడునో దానికి దాసుడగును గదా”. (2 పేతురు 2:19).

**ఆదాము** యొక్క అతిక్రమక్రియ ద్వారా పాపము లోకములోనికి ప్రవేశించినది. మోషేకీయ బడిన ధర్మశాస్త్రము ద్వారా దాని శక్తి విస్తరించినది (రోమా. 5:20). పాపము మానవులను తమ దేవుని నుండి వేరుచేసి అట్టి మరణస్థితి (ఎడమబాటు)లో వారిని ఏలుచున్నది (రోమా. 5:12,20,21). పాపుల నేలు అన్యాయమైన నియంత పాపము.

అయితే దాని సంపూర్ణ తీవ్రతలో పాపము యొక్క క్లిష్టనిర్వచనమును చూడక ముందు, యోహాను యిచ్చిన తేలికపాటి నిర్వచనమునకు మనమిప్పుడు తిరిగి వెళ్ళుదము. **ఆజ్ఞాతిక్రమమే పాపమ**ని యోహాను చెప్పెను. జీవనియమమును అనుసరించుట వలన ఫలితము జీవమని మనమింతకు మునుపు చదివిన పాఠములలో నేర్చుకొనియుంటిమి. ఈ నియమములను అనుసరించక పోవుటయే పాపము. పాపమును గూర్చిన సరళాతిసరళమైన నిర్వచనమిదే. మరణము అనునది పాపము యొక్క ఫలితము.

పాపము అను అంశమునుండి మనమిప్పుడు వెడలిపోయి మరణము అను దాని యొక్క నిర్వచనమును చూచెదము. “థెనాటోస్” (THANTOS) అను గ్రీకు పదము నుండి తర్జుమా చేయడిన రీతిలో **మరణము** ఎడబాటును సూచించును. “మృతము” అను తెలుగు మాట “నెక్రోస్” (NEKROS) అను గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడినది. ఇది “వేరైన వాని స్థితిని” తెలుపుము. భౌతిక మరణములో ఆత్మ వెడలిపోయిన తర్వాత శరీరము మృతము (NEKROS) “నెక్రోస్” (యాకోబు 2:26). “పాపము పరిపక్వమై మరణము (థెనాటోస్ THANATOS)ను కనును”. అని యాకోబు చెప్పెను (యాకోబు 1:15). సర్వశక్తిమంతుడును. తమ సృష్టి కర్తయునైన దేవుని సహవాసము నుండి మానవులు పొందిన ఎడబాటును గూర్చి యాకోబు మాట్లాడుచున్నాడు. క్రీస్తునందు దేవునితో సమాధానపరచబడక పూర్వము కొలస్సయ పట్టణ క్రైస్తవులు వారి అపరాధములలో చచ్చినవారై (నెక్రోస్ - NEKROS) యుండిరని వారికి చెప్పబడెను. శరీరమునందు వారు జీవించుచుండిన స్థితి అదే. దేవుని నుండి వారు వేరుచేయబడిరి (కొలొస్స.2:13). అన్యాయమైన వారి క్రియలు అనగా జీవ నియమము నతిక్రమించుట, వారినట్టి మృతదశలో నుంచినది. ఈ క్రింది లేఖనము వారి మరణలక్షణములను తెలుపు మాటల జాబితా.

> *కావున భూమి మీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతు రతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి. వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును, పూర్వము వారి మధ్య జీవించినప్పుడు మీరును వీటిని అనుసరించి నడుచుకొంటిరి.* కొలొస్స. 3:5-7.

కొలస్సయ పట్టణములోని క్రైస్తవులు ఒకప్పుడు (గతములో) నడచినది మరణ మార్గము, అది తక్కువస్థాయి జీవితము. లేక **నాణ్యతలేని జీవితమ**ని మనము చెప్పవచ్చును.

కాబట్టి మరణము ఒక విధమైన జీవన విధానమైయున్నది. “ఆజ్ఞాతిక్రమమే పాపము” అనుమాటకు మనమిప్పుడు తిరిగి వచ్చెదము. పాపమును గూర్చి చర్చించుటకు పూర్వము, త్వరితముగా మనము ఆజ్ఞలేక నియమమును గుర్తింప వలసియున్నది. చాలామంది భక్తిపరులును, బహుశా కొందరు క్రైస్తవులును పాపము యొక్క తీవ్రతను గూర్చిన అవగాహనను కలిగి

యుండుటలేదు. దీనికి హేతువేమనగ - జీవనియమమును గూర్చి వారు సూక్ష్మముగా ఎన్నడును ఆలోచన చేసియుండక పోవుటయే. ప్రకృతి నియమములను గూర్చిన వాస్తవములను మానవులు బాగుగా ఎరిగినవారైయుండి ఆత్మనియమములను గూర్చి అసలు ఎరుగకపోవుట ఎంత విచిత్రము! ఉదాహరణకు- భూమ్యాకర్షణ సూత్రము (the law of gravity)ను మానవులు ఎంతో గౌర వింతురు. కాని తమ పొరుగువారి పట్ల, తమ ప్రవర్తనను నడిపించు నియమములే లేవని కొందరు నమ్మినట్ల అగుపించుచున్నది. అయితే ప్రభుత్వము కొరకు వారు తయారుచేసుకొనిన నియమము లను మాత్రము వారు గుర్తించుచున్నారు. అయినప్పటికిని, వాటిలో ఒకదానిని మీరి పట్టబడనంత వరకు తాము (వ్యక్తి) దుష్ఫలితములను పొందుటలేదని నమ్ముచున్నారు. భూమ్యాకర్షణ నియమమును రహస్యముగా మీరి కీడైన ఫలితములను పొందలేమని భావించరు గదా!

పొలములోనాటు తన శ్రేష్టమైన విత్తనముల విషయములో వ్యవసాయదారుడు ప్రకృతి నియమముల (law of nature)ను గౌరవించును. ప్రకృతి నియమముల యొక్క సూత్రములు లేనిదే, తన ధాన్యము ఎందుకునూ కొరగాదని అతడెరుగును. తన విత్తనములు తీసుకొని దేవుని ప్రకృతి నియమమును అనుసరించనిదే తాను కోరిన ఫలము కలిగియుండనసాధ్యమని అతడెరుగును. దేవుని ప్రకృతి నియమమును హేళనచేయు వ్యవసాయదారుని అన్యుడైన మరియొక వ్యవసాయదారుడు సహా నిందించును. అయినప్పటికి మానవుడు తన అంతరంగ పురుషుని గూర్చిన అలాంటి నియమాలను గూర్చి తాను ఆలోచించుట లేదు. తనకొరకు దేవుడను గ్రహించిన జీవనియమమును మీరినవాడై దుఃఖము కలిగిన పుడాశ్చర్యపడుచున్నాడు.

అందువలన జీవనియమమును అనుసరించకుండా జీవఫలమును అనుభవించ లేమని మనము గ్రహింపవలసి యున్నది. జీవనియమము మన యొక్క స్వభావము, వ్యక్తిత్వములను పాలించును. **మానసికంగా ఆరోగ్యవంతులుగా నుండునట్లు మనము ఏలాగు ప్రవర్తించవలెనని దేవునిచే రూపొందించబడితిమో దానినే ఈ నియమము వివరించెను. అవశ్యకముగా మనము దేవుని రాజ్యపౌరులమై జీవనియమముల ద్వారా క్రీస్తును మనలనేలనీయవలెను. ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునై యున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది. దాని కనుగొనువారు కొందరే (మత్తయి 7:14).** ఈ నియమములే మన హృదయములలోను మనస్సులోను వ్రాయబడవలసియున్నది. ఇదియే క్రొత్త నిబంధన (హెబ్రీ. 8:10). యాకోబు కూడా దానినే యీ రీతిగా "లోపలనాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి". యని చెప్పెను (యాకోబు 1:21).

మన వ్యక్తిత్వము కొంతమట్టుకు, జీవనియమములను మనము అనుసరించుట లేక అనుసరింపక పోవుటవలన కలిగిన ఫలమైయున్నదని మనము గ్రహించవలెను. ఆత్మసంబంధమైన నియమమును ఎప్పుడు మీరినను, భూమ్యాకర్షణ సిద్ధాంతమును మీరనప్పటివలెనే **అపత్కరమైన** ఫలితములు సంప్రాప్తమగును. మనలను ఎవరైనను పట్టుకొనినను పట్టుకొనకపోయినను, విపత్కరఫలితము సంభవించుట యదార్థము. **ఆంతర్యపురుషుడు** (inner man) వెల చెల్లించ వలసివచ్చును. జీవనియమము దేవుని కుమారులను, కేవలము కుమారులను మాత్రమే అభివృద్ధి చేయును. జీవ నియమమును అతిక్రమించిన స్థాయిని బట్టి, జీవించు ప్రాణిగా **మనశక్తిని కొంత కోల్పోవుదము**. మన అతిక్రమములు మనలను స్వాధీనము చేసికొను ఒక దశగలదు. అప్పుడవి మన జీవితములను ఏలును. మరణమును ఆధారము చేసికొని పాపము ఏలుస్థితి యిదే. పాప మరణ నియమములను గూర్చిన మరింత క్లిష్టమైన నిర్వచనము నకిపుడు తిరగివచ్చెదము. "ఒకడు దేనివలన జయింపబడునో దానికి దాసుడగును గదా!" అని పేతురు పలికి, యోహాను 8:34 లోని యేసు మాటలనతడు ప్రతిధ్వనింప జేసియున్నాడు (2 పేతురు 2:19). "కాబట్టి శరీరదురాశ లకు లోనగునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడ"ని పౌలు పలికెను (రోమా. 6:12). దీనినంతటిని, యాకోబు యీ క్రింది విధముగా మనకొరకు చెప్పియున్నాడు.

> *"ప్రతివాడును తనస్వకీయమైన దురాశచే యీడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును".*
>
> *(యాకోబు 1:14,15).*

యాకోబు చెప్పిన ప్రకారము దురాశ, శోధన, పాపము, తరువాత మరణము - అనేవిఆత్మీయ పతనమార్గము. దేవుడు మనలను ఎట్లు నిర్మించెనో గ్రహించుట యిప్పుడు ఎంతో ముఖ్యము. మీరు మొదటి భాగములోని రెండవ పాఠమును తిరిగి పరిశీలించవచ్చును. చేతనముగాకాని, అచేతనముగా కాని మనము మనయొక్క సహజకోరికలను తృప్తి పరచుకొనుటకు ప్రయత్నించు చున్నాము. సహజ వాంఛల తృప్తి కొరకైన పరిపూర్ణ పథకము దేవుని యొద్ద మాత్రమే గలదు. అజ్ఞానముచేతను, బలహీన విశ్వాసముచేతను క్రైస్తవులు సహా అనేకమారులు దేవుని సంకల్పమును గ్రహించుట లేదు. దేవుని పథకమునకు వేరుగా అపవాది తన విధానములద్వారా మనలను శోధించినపుడిది సంభవించును. సాతాను విధానము న్యాయమైనది కాజాలదు. జీవ నియమము నుండి వాడు మనలను "దూరముగా యిడ్చుకొని పోవును". జీవ నియమమునుఅనుసరించుటయే న్యాయమైన పథకమని గుర్తించుకొందము. మన యొక్క దురాశలచే మనము మరులు కొల్పబడు నట్లు **శోధన** పనిచేయును. ఒకవేళ దురాశయే లేకుండిన యెడల, మనమంత సులభముగా శోధింపబడము. మంచి చెడ్డల తెలివిని ఉపయోగించుకొను దశకు పెరిగిన తర్వాతనే, మనము **దురాశకు లోనగుదము.**

దురాశయను పదము “ఎపూమియా” (EPTHUMIA) అను గ్రీకు పదము యొక్క తర్జుమా. ఏ సహజ కోరికకు సంబంధించినదైనను అది బలమైన కోరికలనే తెలుపును. ఈమాట బైబిలులో ఎక్కువ మారులు చెడు స్థితిని చూపుటకై వాడబడినది. క్రైస్తవునిలో సహా బలమైన కోరికలుండునని పౌలు గమనించియున్నాడు (రోమా. 6:12). ఆదాము పాపము చేసినది మొదలుకొని నేటివరకును, మానవాళి **దురాశయను** దానితో సమస్య కలిగియున్నారనుట వాస్తవము. శోధనకు సులభముగా లోను గాకుండా,యీ భౌతికదేహములో మనము పొందిన మంచి చెడ్డల తెలివిని సరిగా ఉపయోగించలేము. ఈ తెలివిని పొందకపూర్వము కూడా ఆదాము హవ్వలు శోధింప బడునట్టి వారే. శోధింపబడియున్నరు కూడా. అయితే, మన పరిస్థితి మరింత తీవ్రతరమైనది. శోధనకు వారు లొంగిపోకుండినంతవరకు సమస్య కలిగి లేరు. మనము కలిగియుండిన రీతిలో దురాశకు సులభముగా లోనగుస్థితి వారికి లేకుండినది. మన విషయములో మాత్రము పాపము చేయుటకు ముందుగాని లేక పాపము చేసిన తదుపరిగాని సమస్య వున్నది. క్రిందనుండిన ఒక వ్యక్తిని గూర్చిన వివరణలో పౌలు చెప్పచున్న విషయమిదియే గావచ్చును.

> *మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. కాగా మనస్సు విషయములో నేను దైవనియమమునకును, శరీరవిషయములో పాపనియమమునకును దాసుడనైయున్నాను.* రోమా. 7:25

మానవునికి సంబంధించి పాపమరణములను అవగాహన చేసికొనుటకు యాకోబు 1:13-15ను మనమాలోచన చేయుదము. దేవుడు కీడు విషయమై ఎవనిని శోధింపడు. ఆయన మనలను సత్యములో నడిపించును. మానవులను ఏలుటకు మరియొక శక్తి సాతాను. మనము మనయొక్క సహజ కోరికలను తృప్తిపరచుకొన వెదుకుచుండగా, మన దృష్టి నాకర్షించుటకు లోకములో చురుకుగా సాగుచున్న అనేక కార్యక్రమములను వాడు కలిగియున్నాడు. వాని కార్యక్రమములన్నియును చెడ్డవే. ఏలయనగా అవి సత్యముకావు. వాటిని అనుసరించువారు సృష్టికర్త యొక్క జీవనియమము లను పాటించరు. అవి దేవుని చిత్తము కానేరవు. సాతాను కార్యక్రమములు మనలోని దురాశకు చిచ్చుపెట్టునవిగా ఉండును.

మానవుని సహజ కోరికలు దురాశ అను దానితో గందరగోళము (confused) కాబడరాదు. క్రైస్తవులతో సహా అందరిలోను వుండునదే దురాశకు లోనగు వైఖరి (రోమా. 13:14). సహజ వాంఛల సంతృప్తి చేజారినపుడు, దురాశ అత్యధికముగా ప్రబలుచుండును. లేక మామూలు (సామన్య) సంతృప్తికంటె ఎక్కువ ఆశించినపుడు దురాశ అత్యధికముగా ప్రబలుచుండును. సంతృప్తి సాధ్యముకాని తావులలోనే దురాశ సంతృప్తి కొరకు అన్వేషించును. కేవలము కోరికల సంతృప్తినే ఆలోచించునప్పుడు, దురాశయనునది క్రియ విషయములో సబబుగా అగుపించవచ్చును, గాని ఆత్మీయ విషయములో అది నేరము. ఏలయనగా దేవుని జీవనియమానుసారముగా క్రియ జరగదు. పౌలు థెస్సలోనికయులకిట్లు చెప్పియున్నాడు.

> *మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధతయందును ఘనతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము.* 1 థెస్స. 4:4,5

జారత్వమునకు దూరముగా నుండవలెనని పౌలు వారికి చెప్పియున్నాడు (1 థెస్స. 4:3). తుచ్ఛమైన అభిలాషలతో గాక మన ఘటములను పరిశుద్ధత యందును, ఘనతయందును కాపాడుకొనవలెను. దేవుని ఆజ్ఞల ప్రకారముగా, ఒక పురుషుడు, ఒక స్త్రీ వివాహములో వారి వారి లైంగిక వాంఛలను తృప్తిపరచుకొనవలెను (1 కొరింథి. 7:5). దేవుని విధానముకు భిన్నమైన మరి ఏ యితర విధానమైనను శరీర దురాశచేతను, దుష్టశోధనవలనను, ప్రతిస్పందనవలనను పోషింపబడినదే. వాస్తవమునకు లైంగిక వాంఛయను సహజ కోరికయందు మాత్రమే యీ దురాశ అగుపించునని అనుకోకూడదు. దురాశ మనలో నుండవచ్చును. శోధన, దురాశ యనునవి అన్యాయమైనట్టివియు, ఆక్రమమైనట్టివియునైన క్రియతో ఏకీభవించి నపుడు అది పాపము అగును. “దురాశ గర్భము ధరించి పాపమును కనును” అని యాకోబు పలికెను. మన తప్పు దురాశ కాదు. ఈ సందర్భములో మనకు మనమే సహాయము చేసికొనలేము, గాని మనలో నున్న దురాశకు నెరవేర్చుకొనునవకాశము యిచ్చినప్పుడు, తప్పు చేయుదము. “నిద్రిస్తున్న మహాబలుని,” ఈ అవకాశము మేలు కొల్పినట్టుండును. మనలోనున్న “దురాశ” మనమదుపుచేయ లేని మహాబలుడు.

అలాంటి సందర్భములలో మనము అతి నీచమైన రీతిలో జీవనియమమును అతిక్రమించు దము. మనము జీవనియమము నుల్లంఘించినప్పుడు, దేవుని ఎదుట దోషులము. ఇది ఒక వ్యవసాయదారుని పొలములోనికి వెళ్ళి తప్పుడు లేక ఎక్కువ మోతాదులో ఎరువు వేయుటతో సరిపోల్చదగినది. మనము ప్రకృతి నియమము నుల్లంఘించునప్పుడు చెడు ఫలితములు వచ్చును. శరీర దురాశచే నడిపించబడునట్లు క్రైస్తవులమైన మనము ఎప్పుడు కనుగొందుమో, అప్పుడు మనము నిశ్చయముగా మారుమనస్సు పొంది, దేవుని యొద్ద క్షమాపణ కోరి, జీవనియమమునే అనుసరిం చుటకు తీర్మానించు కొందము. మనము “శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరవిషయమై ఆలోచన చేసికొన” కుండానుందము. (రోమా. 13:14).

ఏ పని చేయుటకైనను ప్రయత్నించిన వారందరు, వారి యొక్క సహజ వాంఛలలో నొకదానిని సంతృప్తిపరచుకొను ప్రయత్నమేనని జ్ఞాపకముంచుకొనవలెను. అయితే వారి శరీర దురాశ చెడు విధానము ద్వారా శోధింపబడినది. దేవుని నుండి వారు వేరుచేయబడిరి. దేవుని చిత్తమును వారు విసర్జించినందున దేవుడు కూడ వారిని విడిచిపెట్టెను. శోధన అను దానిచేత వారి యొక్క దురాశ అధికమైనది. అందువలన క్రియ జరిగినది. అయినను, సంతృప్తి మాత్రము మృగ్యము. అదే సమయ మందు **దోషారోపణ** (guilty) ఆరంభ మైనది. అట్టి వారు **తుచ్ఛమైన అభిలాషలను**

కలిగినవారు (రోమా. 1:26). లోకజ్ఞానమును బట్టియే వారు జీవించుచున్నారు. అందువలన వారి బ్రతుకులలో భయము ఆవరించినది. వారి **మనస్సులు భ్రష్టమైనవి.** (రోమా. 1:28). ఒక సామన్యమైన అన్యాయక్రియ (పాపము), పాపము యొక్క క్లిష్టమైన నిర్వచనమునకెట్లు త్రోవచూపినదో తెలుపు వివరణయే యిట్టి అధ్వానస్థితియైయున్నది. ఏలుబడి చేయు శక్తియైన పాపము యిదే. **పాపము మరణమును అధారము చేసికొని ఏలుటయిదే** (రోమా. 5:21). ఇట్టి సంక్షోభమందు తాను చేయ దలచినది మానవుడు చేయలేడు. కాని, పాపము అదేశించినదానినే చేయును. ఈ సమస్యను ఎరుగని రోమా క్రైస్తవులను పౌలు యిట్లు అడుగుచున్నాడు.

> *లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో అది చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా? రోమా. 6:16.*

దేవుని నియమములకు వేరుగా జీవించువారి స్థితి మరణమైయున్నది. అతి తక్కువగా తృప్తి సాధింపబడి, దురాశ మరియు మానవుని సహజ వాంఛలను బట్టి మరణమును ఆధారము చేసికొని పాపము ఏలును. ఈ "లోకమునందు" అనుస్థితిలో తృప్తికొరకు ఎల్లప్పుడును ప్రయత్నములు, మరిన్ని ప్రయత్నములు జరుగుచునే యుండును.

పాపము దానికి దూరముగా ప్రజలను తొలగిపోనీయనిది ఒక వాస్తవము. మనము విసర్జింపవలసిన శరీరములాంటిది ప్రాచీన స్వభావము. (రోమా. 6:6; కొలొస్స. 2:11). పాపము మరియొక నమూనా (remode) లో చేయ బడదు. తిరిగి వేరొక మాదిరిగా (reworked) రూపొందించబడదు. లేక ఎవరిచేతను చేయబడక (undone) యుండదు. నేరస్థుడు దీని పట్టు (grip) నుండి విడిపింప బడునట్లు పాపము **తీసివేయబడి మరిచిపోబడవలసి యున్నది.** "అయితే, దేవుడు పాపమును క్షమించి దానిని" జ్ఞాపకము చేసికొననంతవరకు, వారు దానిని మరిచి పోలేరు. ఒక పాపి మారుమనస్సు పొంది పాపము విషయములో యేసుతో పాటు బాప్తిస్మమందు చని పోవుట కిష్టపడినప్పుడే, దేవుడాపనినే చేయుననియు, జీవము నిచ్చు ఆత్మయొక్క నియమమును అనుసరించగలిగి పాపమరణ నియమమునుండి విడిపింపబడునట్లు బాప్తిస్మము మనలను "క్రీస్తులోనికి" ప్రవేశపెట్టుననియు తరువాత పతనము చూపించును! (రోమా. 8:2). లోకము అను యుగములోనున్న యుక్త వయస్కులైన ప్రతీ ఒక్కరిని పాపమరణ నియమము దాసులుగా చేసికొనును. మంచి చెడ్డల తెలివి నుపయోగించుకొను వయస్సునకు మనము పెరిగినప్పు డది సంభవించును (రోమా. 2:14,15; 5:12). పాపమరణ నియమము నుండి విడుదలపొందిన వారముగా యుండవలెనని క్రీస్తునందున్న మనము కోరిన యెడల, క్రీస్తు యేసునందున్న జీవము నిచ్చు ఆత్మ యొక్క నియయము ద్వారా నడువ జాగ్రత్త వహించవలెను.

## చర్చ కోసం ప్రశ్నలు

1. పాపమును చర్చించుటకు ముందే మనము దేనిని గుర్తింప వలసియున్నది?
2. పాపము యొక్క నిర్వచనమును చిక్కు పరచినదేమి?
3. మరణమును నిర్వచింపుము?
4. క్రైస్తవులు పాపమును తీవ్రముగా ఆలోచించని పక్షమందు, ఏ వాస్తవము అపార్థము చేసికొనబడును?
5. జీవనియమమును ఉల్లంఘించిన వెంటనే చెల్లించవలసియన మూల్యమేది?
6. క్రైస్తవులను ఆత్మీయమరణములోనికి నడిపించు మెట్లను, వరుసగా వ్రాయుము?
7. దురాశ, సహజకోరికల మధ్యగల బేధమేమి ?
8. తన లక్ష్యములను సాధించుకొనునట్లు అపవాది క్రైస్తవునిలోనున్న ఏ సంగతిపై ఆధారపడును?
9. లైంగికవాంఛ, లైంగిక దురాశకు మధ్యగల భేదమును దేవుడు గుర్తించినట్లు తెలుపు లేఖనములను వరుసగా వ్రాయుము ?
10. శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు, శరీరవిషయమై ఆలోచన చేసికొన వెదుకు నప్పుడేమి సంభవించునో చూపుము ?
11. ఆత్మీయముగా మరణించిన మానవులేమి చేయుటకు ప్రయత్నించుచున్నారు?
12. ఆత్మీయముగా మరణించిన వ్యక్తి పాపము నుండి విడుదల పొందుట ఎట్లు?